# SSC Previous Papers - 2008

## Telugu Paper - II

**Time : $2\frac{1}{2}$ Hours ]** **PARTS – A & B** **[ Max. Marks : 50**

**Time : 2 Hours ]** **PART – A** **[Marks : 30**

### మొదటి భాగము

**అ) ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు 10 వాక్యాలకు మించకుండా సమాధానం వ్రాయండి.** 5

1. పార్వతీశం బారిష్టరు చదవాలనుకోవడానికి కారణాలేమిటి?
2. పార్వతీశం దృష్టిలో లక్ష్మీ ప్రసన్నత వల్ల కలిగే లాభాలేవి?

**ఆ) ఈ క్రింది వానిలో ఒక పాత్ర స్వభావాన్ని గూర్చి 6 వాక్యాలకు మించకుండా సమాధానం వ్రాయండి.** 3

3. పార్వతీశం తండ్రి.
4. కొలంబోలోని "థామస్‌కుక్ అండ్ సన్" కంపెనీ బంట్రోతు.

**ఇ) ఈ క్రింది వానిలో ఒక సన్నివేశం ద్వారా మీరు తెలుసుకున్నదేమిటో 6 వాక్యాలకు మించకుండా వ్రాయండి.** 3

5. ఇంగ్లాండు ప్రయాణానికి పార్వతీశం చేసుకొన్న ముందు ఏర్పాట్లు గురించి మీరేమి గ్రహించారు?
6. బేసిన్ బ్రిడ్జి స్టేషనులో పార్వతీశానికి కలిగిన అనుభవాన్ని బట్టి మీరేమి గ్రహించారు?

### రెండవ భాగము

**అ) ఈ క్రింది సన్నివేశాలలో ఒకదానిలో మీరు ప్రత్యక్ష భాగస్వామి అయితే ఏమి చేసేవారో ఊహించి 6 వాక్యాలకు మించకుండా వ్రాయండి.** 3

7. నిడదవోలు రైలుస్టేషనులో టికెట్టు కొనే సందర్భంలో పార్వతీశం స్థానంలో మీరుంటే ఏమి చేసేవారు?
8. చెన్నపట్నం సత్రంలో భోజన సన్నివేశంలో పార్వతీశం స్థానంలో మీరున్నట్లయితే ఏమి చేసేవారు?

**ఆ) ఈ క్రింది సంఘటనలలో ఒకదానిని 6 వాక్యాలకు మించకుండా పూరించండి.** 3

9. పార్వతీశం లఘుశంకకు వెళ్ళవలసి వచ్చింది. ఎక్కడికి వెళ్ళాలో .................................. చెప్పి గది చూపించాడు.
10. పార్వతీశం లోపల నుండి పొంగివస్తున్న దుఃఖాన్ని ఆపుకొని కళ్ళుమూసుకొని జుట్టు తీసివెయ్యమన్నాడు. చిన్నప్పటి నుంచి ......................... . గుండె రాయి చేసుకొని మొండి బ్రతుకు కలవాడు కాబట్టి కానిమ్మన్నాడు.

**ఇ) ఈ క్రింది వానిలో ఒక అంశంపైన 15 వాక్యాలకు మించకుండా వ్యాసం వ్రాయండి.** 5

11. దూరదర్శన్ (TV) 12. విద్యార్థులు – సంఘసేవ 13. ఆధునిక సాంకేతిక ప్రగతి

**ఈ) ఈ క్రింది వానిలో ఒక అంశంపైన లేఖ వ్రాయండి.** 5

14. ఉగ్రవాదం వల్ల సంభవిస్తున్న నష్టాలను వివరిస్తూ మిత్రునకు లేఖ.
15. నీవు మీ పాఠశాల విద్యార్థులతో కలసి చేసిన విహార యాత్రను గూర్చి మీ తండ్రికి లేఖ.
16. మీ ఊరికి బస్సు సదుపాయం కల్పించమని కోరుతూ ఆర్.టి.సి. అధికారికి లేఖ.

**ఉ) ఈ క్రింది జాతీయాలలో మూడింటిని సొంతవాక్యాలలో ప్రయోగించండి.** 3

17. పుస్తకాల పురుగు 18. తలదన్ను 19. ప్రాధేయపడు 20. దోపిడీ చేయు 21. అందెవేసిన చేయి

indiavidya.com

Time : $\frac{1}{2}$ Hour ] **PART - B** [Max. Marks : 20

## మొదటి భాగము

**అ) ఈ క్రింది గద్యభాగాన్ని చదివి, దాని కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** 4

కవిత్వానికి లేని కొత్త సమస్య ఒకటి ఇప్పుడు తలెత్తింది. కవిత్వానికి ఛందస్సు అవసరమా? అనవసరమా? ఛందస్సు అంటే ఇక్కడ గణ యతిప్రాసలతో నిబద్ధమైన పద్య నియమావళి, అప్పకవీయమూ తదితర గ్రంథాలలో ఉన్నది. నన్నయ మొదలుకొని తిరుపతి వేంకటకవుల వరకు పండిత కవులు అనుసరించినది. భావ కవులు గేయ ఛందస్సులను అనుసరించినా, ఈ పద్య ఛందస్సులను తిరస్కరించలేదు.

ప్రశ్నలు :

1. ఛందస్సు అంటే ఏమిటి?
2. గేయ ఛందస్సును అనుసరించిన వారెవరు?
3. ఇప్పుడు తలెత్తిన సమస్య ఏది?
4. భావకవులు వేనిని తిరస్కరించలేదు?

**ఆ) ఈ క్రింది పద్యాన్ని చదివి, దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** 4

రాజు చేతి కత్తి రక్తంబు వర్షించు
సుకవి చేతి కలము సుధలు కురియు
అతడేలగలుగు యావత్ప్రపంచంబు
నీతడేలగలుగు ఇహము పరము.

ప్రశ్నలు :

5. రాజు చేతి కత్తి దేన్ని వర్షిస్తుంది?
6. సుధలు కురిపించేది ఏది?
7. యావత్ప్రపంచాన్ని పరిపాలించగలిగినది ఎవరు?
8. ఈ పద్యానికి శీర్షికను సూచించండి.

## రెండవ భాగము

**అ) ఈ క్రింది వాక్యాలను ఆధునిక వచనంలోకి మార్చి వ్రాయండి.** 2

9. ప్రాణభయంబున గగనంబున కెగసి చనెను.
10. ఆగ్రహమింత చూపిన ప్రయత్నము సఫలము రిత్తవోవును.

**ఆ) ఈ క్రింది వాక్యాల్లో క్రియను మార్చి, వ్యతిరేకార్థక వాక్యాలుగా వ్రాయండి.** 2

11. కవులకు కొన్ని అభిమాన పదాలుంటాయి.
12. రవి నిన్న వచ్చాడు.

**ఇ) ఈ క్రింది ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనంలోకి మార్చండి.** 2

13. "వాళ్లెవరున్నారు? నేనెవరికి కావాలి?" అని లక్ష్మీబాయి కుమిలిపోయేది.

**ఈ) ఈ క్రింది వాక్యంలో క్రింద గీతగీసిన మాటను ప్రధానంగా చేస్తూ, వాక్యాన్ని తిరిగి వ్రాయండి.** 1

14. నా జీవితంలో <u>అది</u> ఒక సువర్ణావకాశం.

**ఉ) ఈ క్రింది కర్మణి వాక్యాన్ని కర్తరి వాక్యంగా మార్చండి.** 1

15. ఆ పద్యం పూర్తికాకముందే పై కప్పులో యిరుక్కున్న తీగె సవరించబడింది.

**ఊ) ఈ క్రింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చండి.** 1

16. పిల్లలు సముద్రతీరాన ఆడుకుంటున్నారు. ఇసుకతో ఇల్లు కట్టుకున్నారు.

**ఋ) ఈ క్రింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా మార్చండి.** 1

17. పశుబలంతో నాయకత్వాన్ని సాధించవచ్చు.
పశుబలంతో నాయకత్వాన్ని నిలబెట్టుకోలేం.

**ౠ) ఈ క్రింది వానిలో రెండు జాతీయాలను వివరించండి.** 2

18. భగీరథ ప్రయత్నం 19. ఎవరికి వారే యమునాతీరే 20. అపురూపం

indiavidya.com